...చేరింది. మెడ
...ంచి పాచాను.
...ల్లూ ఏమిటో
...నవు ప్రపంచానికి
...దు.
...గాయి. దీపకాంతిలో
...ళ్ళపడింది. చూస్తే ఆముద్దు
...తి కమలంకాదు. అమాంతంగా
...పోయాను. కొంచందూరంలో కూర్చు
...కమలం కోపంగానూ, నేచేసినపనికి ఇంకా
...క్కడ ఉండడం అనవసరం అన్నట్టునాకేసి
చూసింది. ఆమెకు సౌంజ్ఞచేసి, మళ్ళీదీపాలు ఆర్పగానే అవతలకి జారాను చల్లగా ఇంతవరకూ నాఅదృష్టంబాగానేఉంది. ఆపిల్లతాలూకు మనుష్యులు ఎవరూ రాలేదో, లేకపోతే ఎందుకురో ష్టుఅని ఊరుకొన్నారోకాని, మొత్తంమీదఎవరూ యుద్ధానికిమాత్రంరాలేదు.

ఇంటికెళ్లేవరకు కమలం నోరెత్తనేలేదు. నాకుమాత్రంఇదంతా Clam before Storm'అనిపించింది. అనుకున్నట్టుగా గుమ్మంలో అడుగుపెట్టీపెట్టడంతో లంకాకాండంఅంత గ్రంథం చేసేసింది. అప్పటికి మానంపహించి, 'ఏదో చీకటితప్పుపోనిద్దూఅని క్షమాపణలతో ఆమెప్రీతి త్వరలో సంపాదింపగల్గినా, ఊళ్ళోమాత్రం కొన్నాళ్ళవరకు మరి తలెత్తితేవోట్టే. శకునంఫలం ఈదెబ్బతో బాగానాటింది నామనస్సుకి.

ఆడవాళ్ళకీ మగాళ్ళకీమధ్య బల్లచెక్కలుఅడ్డుంటేనే ఇంతప్రమాదంజరుగుతే టింగురంగా అని అలంకరించుకొని, పాశ్చాత్యపద్ధతి ననుకరిస్తూ, మగాళ్ళమధ్య కూర్చునే యువతులసంగతేమనుకోవాలి?

---

# మంగమ్మమచ్చ మాసిపోయింది.

మహంకాళి శ్రీరామమూర్తిగారు.

కల్లుమంగమ్మ వయస్సు సుమారు ముప్పై సంవత్సరాలు. చామనచాయగాఉంటుంది. స్ఫురద్రూపి, ఆజానుబాహువ, ఎన్నిరాటుపోట్లకైనా చెక్కుచెదరని ఖడ్డీలాంటిమనిషి. ఆముఖంలో సహజమైన గాంభీర్యం, తళుకు తొణుకాడ్తూంటాయి మొత్తానికి మాంఛి పదునైనమనిషి.

ఆవేళరాత్రి పదిగంటలైంది. రైల్వేలైనుపక్కనున్న తాటితోటలోని మంగమ్మ కల్లుకొట్టు నిశ్శబ్దంగాఉంది—దీనికి కారణం, అదివరకే మంగమ్మ కష్టమర్సంతా తమపనులు ముగించేసుకొని ఎవరిదోవనువారుపోయారు. ఇంకా కష్టమర్సువస్తారేమోఅని దీపంముందరుంచుకొని నిరీక్షిస్తోంది మంగమ్మ. ఇక్కడ ఆసుందరి వర్ణనకొంచం ఆవశ్యకం—తలయంటి నీళ్ళుపోసుకుని నఫేరులాంటి చీరకట్టింది. రవిక ఆబ్బాంటు, నొసటయా గాణి కాసంత కుంకుమధరించింది. ఇటూఅటూ కదిలినప్పుడల్లా కాళ్ళఅందెలు చేతిగాజులు గలగల్లాడుతున్నాయి, మెడలో మంగళసూత్రం, ఒకపట్టెడ, దానికివేళ్ళాడదీయబడి ఒక మోహిరీ, చెవలకి ఎర్రపాళ్ళదుద్దులు, ఇవి ఆపిడ అలంకారాలు.

ఇవిగాక రెండుచేతులమీద పచ్చబొట్లు ఇక నేం కావాలె? ఈవిధముగా సర్వలక్షణ సంపన్నురాలగు కల్లుమంగమ్మ సర్వాలంకార శోభితయై ఒకముక్కాలిపీటపై నధిష్టించి, కుడిచేతివైపు నొక నిండుకడవ, ఎడమచేతివైపునొక సగంనిండినకడవ నుంచుకొని, సమీపంలో రెండులోటాలు, ఒక గళ్ళాపెట్టె కొట్టుకు నిండుకల్పింప, చేతనొకముంతధరించి, సముద్రమథనకాలమందలి జగన్మోహనావతారమును మరపించుచు రంజిల్లుచుండెను.

ఆవిధంగా పదిన్నరవరకూ కస్టమర్సుకోసం నిరీక్షించింది మంగమ్మ. కాని ఒకడూ రాలేదు. గళ్ళాపెట్టెతీసి డబ్బులెక్కజూసుకొని తలుపుమూసేసుకుంది. (ఆమెనివాసంకూడా అక్కడే లెండి) తర్వాత ఆసుందరి భోజనముముగించి ఒకపొగచుట్ట సంటించి అడ్డపొగబెట్టి ఒక నులకమంచం మీద నడుంవాల్చింది. కాని నిద్రబట్టదు. ఏడాదికిందట జరిగినదృశ్యం—భర్త, తను దెబ్బలాడుకోవటం, తాను స్వతంత్రం ప్రకటించడం, మరో పాత్తిని తగులుకొని అతగాడు రంగంలేచిపోవటం, వగైరాలన్నీ కళ్ళకి కట్టినట్టుంది విచారమొచ్చింది. ఒక్క వేడినిట్టూర్పు రానిచ్చింది. కాని ఆశమట్టుకింకాపోలేదు. ఎప్పుడోమళ్ళీ తన భర్తవస్తాడు, క్షమార్పణవేసుకుని కాళ్ళకడిగి నెత్తి నీజల్లుకుందాం అని గంపెడాస పెట్టుకుంది. కాని ఆమాయదారిజైనమ్మ జాడాజవాబులేదు.

జీవితోపాధి కెంతమాత్రంలోటులేదు మంగమ్మకి. కల్లువ్యాపారంలో చాలాడబ్బు సంపాదించింది, ఇంకా సంపాదిస్తోంది. కాని సంతానవిహీన. ఇంకా ఎప్పుడోగర్భంవస్తుందని స్వాతివానకుముత్యపుచిప్పలా వేచివుంది. కాని, రాటూపోటూ ఒకలగ్నానికేలన్నట్టు భర్త పరదేశయాత్ర సాగించాడు. ఇంకెక్కడిగర్భం? దాంతోటి చాలా దుఃఖభాజనమైపోయింది మంగమ్మబ్రుకు. భర్త యికతిరిగిరావడంకల్ల అనుకొంది. తన తదనంతరం నోట్లోనీళ్ళుచుక్కపోసే సాధనంలేదనుకొంది.

ఆనాడే విషాదవిషయాలన్నీ స్మరించికొంటూ తన భావిజీవితాన్ని గూర్చి చర్చించుకొంటూపడుకుంది. కంటికి కునుకురాదు. ఏదోఅర్థంలేనిభయంవేసింది ఒళ్ళుగగుర్పొడిచింది. మంగమ్మజన్మలో భయమెరుగదు. ఎంతసాహసం, ధైర్యంలేకపోతే ఊరికి దూరంలోనున్న తాటితోటలో ఒంటరిగ కాపరంజేస్తుంది? కాని ఆనాడేదో అంతా విచిత్రంగా మాయగాఉంది.

కాస్సేపటికి కొంచం కునుకుపట్టింది. అందులో ఏదోపాడుకల గభీమని మెళకువొచ్చింది మంగమ్మకి. మళ్ళీ ఎంతకొట్టుకున్న నిద్రరాదు. అంతకంతకి భయం ఎక్కువకాజొచ్చింది. దీనికిది మందుకాదని ఒక నాలుగుగ్లాసుల శ్వేతసుధపట్టేసింది సుఖంగా నిద్దరపడ్తుందిగదాని ఇంతట్లో పడకొండుకొట్టింది.

బయట అడుగులచప్పుడు. మంగమ్మధైర్యం చిక్కబట్టింది.

'ఏయ్, దర్వాజాఖోలో'

'వొవరారూ ?'

'కల్లుకావాల'

'ఇప్పుడేంకల్లు, అర్ధరేత్రిళఅంకమ్మశివాలని!'

'అరేతియ్యి, దాగంభలేహెక్వాగాఉంది.'

'ఎళ్ళెళ్ళు! ఏళాపాళాలేదు కల్లుకి?'

'అరేతీస్తావా, తియ్యవా?'

'తియ్యను'

'అరే, రూపాయికల్లుకావాల తలుపుతియ్యి'

'రూపాయిగాదుగందా నాకొట్టుకొనేసినా ఇప్పుడుతియ్యను.'

‘ తియ్యవు? ’

‘ తియ్యను. ’

‘ మరినామజానూస్తావా? ’

‘ ఏం, వొవరేంటినువ్వు? ’

‘ రిజర్వోణ్ణి. ’

‘ పేరు? ’

‘ దళారిసాయబ్బు! ’

‘ సేస! నువ్వంటయ్యా? మరిమొదటేపోలీసోణ్ణని ఏడుత్తే నీదగతీర్చిపంపకపోదునా ఈపాటి? ’

‘ సరే ఇప్పుడైతేం, తియ్యి. ’

మంగమ్మ నిద్రాభంగమైనందుకు విరాకుపడ్తూ తలుపుతీసింది. దళారిసాయబ్బులోపలికొచ్చి ఒకబల్లమీద బైటాయించాడు.

‘ ఎయ్యి, నాలుగ్గాసులెయ్యి. ’

‘ అరవా రొఖ్ఖవా? ’

‘ అరువే! ’

‘ అరువయితే నేనొల్లను. ఇదివరకేపదిరూపాయలుంది నీబాకీ. ’

‘ అరే ఎక్కడో దివానాగున్నావ్, మాకరు విన్తేఎఖడిపోద్ది, పోలీసోళ్ళంగదా? ’

‘ పోలీసోళ్ళైవొంగలు. మీకు అరువులిత్తే ఊరికి మొక్కుబడిగెడ్డాల్లాగ పెరగడవేగాని తరగడ వుంటదా? వొవడిమట్టుకాడే నాకిత్తేఎకడికిబోద్ది నేపోలీసోణ్ణి, అని కడవకెగబడి తెగతాగటవేగాని డబ్బిచ్చేవోడొకడూకనబడ్డు. మరిఅంతా ఇలాసేత్తే నేయువ్యారంచేసేదెలా ? ఇప్పటికిమీ రిజర్వోళ్ళబాకీ నూటేబైరూపాయలుంది ఒకగో చీగాడు ఇచ్చినపాపానబోడు ’

‘ అరే ఇంతకి పోస్తావాపొయ్యవా? ’

‘ పొయ్యకపోతేఎలా, బాకీలెగబెడతారేం హో! తాగేప్పుడుండే తొందర ఇచ్చేప్పుడేలుండదు? ఊ, పట్టు! ’

‘ జైహిన్! ’

‘ ...................’



‘ సేన, గుడ్లులెగిసిపోగలవు?’

‘ శ్శేవ్! తస్సారవలా, మంగమ్మా!’

‘ తాగవయ్యా, మంగమ్మా గింగమ్మా ఎందుకు? ’

‘ కైమాముక్కలే లేవు. ’

‘ అద్దరేతేళ కైమాముక్కలు గాడిదగుడ్లు ఎక్కణుంచొత్తాయి? ’

‘ సీకిముక్కలో? ’

‘ ఎళ్ళవయ్య సోప్రాంటేను? ’

‘ పోనీ కాస్త సెలగపప్పూలేదు గొంతుకదిగడానికి? ’

‘ సెలగపప్పుగాదు, వరివ్వనా? ’

‘ వర్రి! అరే దివానా, సీకీదివానా అయితే అంతా దివానాఅనుకున్నావేం? ’

‘ సాలునా, యింకాయెయ్యనా? ’

‘ ఎయ్యి, ఇంకోనాలుగెయ్యి, నువ్వోనాలు గేసో. ’

‘ సేన! కల్లుదుకాణపాళ్ళు కల్లూను, మిటాయిదుకాణపోళ్లు మిటాయీని మరిగేరంటే సెప్పాలా కాపరం? ’

‘ అరే సయ్యద్ ! అంతపిసినిగొట్టుఅయితేఎలా? కొట్టునాదయితే నింమంలో ఖాళీచేసేద్దును. పోసీ! నాకాతాలోరాసి తాగుమంగమ్మా! ’

మంగమ్మ భ్రిమపడ్డది. చుక్కబిగించటం పా్రిరంభించింది.

‘ఏసో, ఇంకోనాలుగేసుకో నాపేరుసెప్పుకుని! సీజన్మలో ఎప్పుడేనాతాగేవా అలాగ? ’

‘ సాల్లేవయ్యా కడుపులోతిప్పుతుండది. ఓరయ్యో కళ్ళుతిరుగుతున్నయ్యేం? ’

‘ ఆలాగసూత్తావేం సోడాబుడ్డిలాగ, రింగా కొడ్తావేంటి? ’

‘ స్సు! ఓరయ్యా! ’

‘ వద్దేసో సీకూనాకూకలిపి నలభై ఎనిమిది గ్లాసులు. ’

‘ ఏస్కుంటాగాని బాకీఇచ్చి పచ్చీదేవనా ఉందా? ’

‘ బాకీమాటకేం మంగమ్మా, ఎప్పుడుబడితే అప్పుడేఇస్తాం!...అరే...ఈయాల...ఉ... సీకీ సాలా...గుంగావున్నావుసుమా? ’

‘ ఉ! ఇంకెల్లు! తాగినావుగందా కడుపునిండ ఇంకసీతండనాలు రోడెక్కాక, ఇక్కడగాదు. ’

‘ అరే ఎల్తాం మంగమ్మా, తొందరేం ? ’

‘ తొందరేవంటవేం పన్నెండయితేను. ’

‘.....................’

‘ ఊ! పదవయ్యా? ’

‘ అరే ఈయాలకి ఎల్లలేం మంగమ్మా, ఇఖడ ఎస్తాం బిచానా ’

‘ ఇంకనేం? బాగానే ఎక్కిందన్నమాటకైపు పదపద అట్టే ఏసాలెయ్యక. ’

‘ ఉహు! మాకీకద్నూలో సాలా గడ్‌బిడ్‌గా ఉంది. కదల్లేం, ఈవక్కమీదసోగయాఅవుతాం

‘ ఓరిసీజిమ్మడ పదరా’ నాపక్కమీదతొంగుటవంటవేం? ’

‘.....................’

‘ ఊ! గెంటాలేంటి? ’

‘ అరే జరాఖైరో మంగా! ’

‘ ఓహోహో, చెయ్యిమీద కిరానిత్తున్నవే మెల్లిగా! ఒళ్ళుతిమ్మిరిగాఉందేంటి? ’

‘ అరే, మన్లోమన్కేటి? ’

‘ ఆ! ఓరి దళారిపీనుగా! కొంగట్టకు...’

‘ అరేమంగా...నాకీమాటాయిను ’

‘ తురక ...కొడకా! ? ’

మంగమ్మ తలుపుమూలనున్నకర్రిదీసింది

‘ సమత్తావా, ఈవు సితకొట్టాలా? ’

'అరేమంగా, మాకీబకకోరిక ......'

'సూత్తావేం, అడుగెయ్యి, అంటూ మంగమ్మ కర్రిఝుళిపిస్తూ దళారిమీదకి విసురుగా వచ్చింది. సాయిబ్బు దెబ్బకాస్కుని మంచంకిందకిదూరి మెల్లిగా కల్లుకుండలదెగ్గిరికి జేరాడు, మంగమ్మపులి పిల్లలామీదకొస్తూంది. సాయిబ్బు పన్నాగం పన్నేడు.

'ఇదుగో సూశావామంగా, కర్రిపారెయ్యి, లేకపోతే ఒక్కగుద్దుగుద్దేనంటే కుండిడుకల్లాపోతుంది. సూస్కోమరి.'

మంగమ్మవిస్తుపోయింది దెబ్బకొడ్తే అన్నంత పనీచేస్తాడుదళారి. నిష్కారణం పదిపదిహేనురూపాయిలకల్లు నేలపాలవుతుంది. కాని పరిస్తితం దెబ్బతియ్యకుండా సాయిబ్బు లొంగుబాట్లోకొచ్చేసూత్రిమేంలేదు. కేకలెట్టినాగాని చుట్టుపక్కలజనమెవరూఉండరు. అంచేత ఆపుంతిలొక్కడం ఆట్టేప్రియోజనకారిగాదు. సాయిబ్బుగాడేదో పతికం వేసుకునొచ్చాడు నిశ్చయంగా. క్షణమాలోచించింది మంగమ్మ ఇంక చేసేదేమిటాని ఇంతట్లో మెల్లిగావేలుజాపి వేళ్ళతో హరికేన్ లైటువొత్తిటనొక్కేశాడు దళారి. అంతా చిట్టచీకటైపోయింది. మంగమ్మ బేజారెత్తిపోయింది. మరుక్షణాలో సాయిబ్బు తనకత్రిపుచేతిలోకర్ర లాగిపారేశాడు. తలుపుతీసేఉండటంచాత అవతలికిదాటేద్దావనిచూసింది కాని గళ్ళాపెట్టె కల్లుకుండ దెగ్గరుండిపోయింది. మానసంరక్షణముందుకు గళ్లాపెట్టెవెనక్కులాగడం పారింభించాయి మంగమ్మని. ధనంముందు దక్కించుకుంటే మానం దేముడేరక్షిస్తాడనుకొని గళ్ళాపెట్టెంగ్గరకి జారింది.

సాయిబ్బుకళ్ళు పిల్లికళ్ళలా మెరుస్తున్నాయి. మంగమ్మ ఎత్తుకనిపెట్టేడు. మెల్లిగాతలుపు ఘడియపెట్టాడు.

క్యారుమందిమంగమ్మ ఇంకేవుంది? గండుపిల్లిలా మీదకురికేడుదళారి మంగమ్మకి స్మృతిలేదు. నాముద్దులమంగా అంటూ మంగమ్మనిమంచానికి జేర్చాడు దళారి. దళారి చెవులుపీకింది, ముక్కుచిదిపేసింది పొట్టబద్దలయ్యేటట్టు తన్నింది, కానిలాభంలేకపోయింది—దళారిది భల్లూకపుపట్టుచిన్నదొమ్మీచేసి అలిసిపోయింది మంగమ్మ కల్లుకూడా ఎక్కువగాపుచ్చుకోందేమో, వెర్రిచూపు చూస్తో బలహీనంగా సాయిబ్బు కౌగిల్లోకి లొంగిపోయింది—దళారితన్మయుడయ్యాడు.

... ... ...

ఉదయం తొమ్మిదైంది బేరగాళ్ళొచ్చితట్టేరు మంగమ్మని పట్టుతప్పిపోయిన కాళ్లుచేతులతో కలయో వైకుంఠమాయయో అంటూ లేచింది మంగమ్మ ముందుగా ఆమెదృష్టి గళ్లాపెట్టిమీదవాలింది. అదేఇంతమట్టుకు తెచ్చింది! కానీ లేదందులో.

'ఆగోచీగాడిపనే' అంది.

'కల్లుగావాలన్నారు బేరగాళ్లు.

'నన్నడగొద్దింక ఆరెండుకడవలకల్లూ ఎవడిక్కావల్సిందాడు తాగిపోండి ఈయాలటికే రేపట్నుంచిమీ పాట్లు గాడిదలెరుగు.'

బేరగాళ్లు తెల్లబోయారు.

మంగమ్మకల్లువర్తకం మానేసి తూర్పెళ్ళిపోయింది. ఏడాదిగడ్చింది. ఇప్పుడు మంగమ్మకొక సుపుత్రుడుదయించాడు. వాడిదంతా తురకబాటం పోతేపోయినమానంగాని పసందైన కుర్రాడు దొరికేడనిచంకలేస్తుందిమంగమ్మ. తనుచస్తే ఓనీళ్ళచుక్క ఒడిలేవాడొకడు దొరికేడుగదాని ఆదైర్యం. అయితే ఇదంతా ఎవరిప్రభావం? ఇదితప్పంటారా రైటంటారా?

కొన్నాళ్ళకు మంగమ్మకొడుకు పెద్దపరీక్షలై డిప్యూటీకలెక్టరుహోదాను వచ్చాడు—క్రిమం యెక్కువ-లంచగొండికాదు- ఫైలావచ్చీసుమీద వున్నాడు— ఎటుచూచిన వెలిగిపోతున్నది ప్రభ. అందరు మంగమ్మనాశ్రయించేవారే- పెద్దింటిపిల్లను కోడుకు చేసింది - వచ్చేచుట్టాలు పోయేచుట్టాలు- ప్రతివాళ్ళకు సలహాదారు మంగమ్మే- చివరకు రంగూనుంచి మంగమ్మ మొగుడు ఓడదిగాడు-కొడుకెళ్ళి కారుమీదతీసుకొచ్చాడు- మచ్చమాయకేమవుతుంది.

---

# ఆడదాని వూసులేకుండా.

కవికొండల వెంకటరావు.గారు.

“నూతన యుగాదిని వ్రాయడానికి దొరకపుచ్చుకునే నీయొక్క కలం పోకడవుండే అదితాతలనాటి పాతఫక్కీని కాకుండా ఏదోకొత్తపుంత తొక్కాలోయి” అన్నాడు చదివేమిత్రుడు చండశాసనుడు. అంటే ఆపద్ధతి కాస్తంత చూపిస్తే అల్లుకు పోతానన్నాడు వ్రాసే మొండితల బసవన్న. “ఈదాఁకా వ్రాసేసిన ప్రబంధాల్లోనేకాదు, కథల్లోనేకాదు, గేయల్లోనే కాదు, అన్నింటా కామినీ గోష్ఠి తలపుచ్చిన కుక్కఅఱుపులా వినవస్తూవచ్చింది. ఈపైనుంచి ఆలాంటి శబ్దం వినబడకుండా అలాంటిరూపం కనబడకుండా ఒకటేదైనా వ్రాసి నూతన శకారంభంగావించాలని నాయొక్క అభిప్రాయం, నాఅభిప్రాయం అంటే తెలుసునా నీకు? బహుజనాభిప్రాయం అన్నమాట. అందులోనూ నారీ జనాభిప్రాయం అన్నమాట. వాళ్ళుకూడా అక్కడక్కడ అనుకోవడం వింటూవచ్చాను.” అన్నాడు చండశాసనుడు. ఆమాటకు మొండితల బసవన్న “ఆడదాని వూసురాకుండా” ఒకకథ వ్రాయమంటావు. అంతేనా! ఆకథలో సారస్వతంలో ఒక నూతన యుగము ప్రారంభించినట్లుంటుంది అంటావ్” అన్నాడు. మిత్రుడు “ఊఁ మఱే. ఏందాకావ్రాశావు? ఏం! కుదిరిందా ఆలోచన? అన్నాడు.

అంతకుముందే వ్రాసేసేను వ్రాయసగాడు— “చూడు!” అన్నాడు. “కందర్పుడికి కాకిరూపిచ్చాను” అన్నాడు. “శరీరం లేనివాడికి ఏరూపం ఇస్తేనేమి కాకిరూప మిచ్చాను.” అన్నాడు. “మన్మధుడు కాకిఅయితే, కాకిని చిలకతన మిాదెక్కించు కోదుకదా అంచేత కాకిరూపం పొందిన మన్మధుడు చెట్టుమిాద వాలి చెట్టుమిాదే వుండి చెట్టుమిాదే ‘కాకాకా!’ అని అఱవాల. కాకి అఱిస్తే చెట్లుచిగిరించవు. కోకిల అఱిస్తే చిగిరిస్తాయిగాని. అంచేత ఆచెట్టు ఆకులు రాల్చిరాల్చి మోడై ఒంటిగా ఉండిపోయి యుంటుంది కొన్నాళ్లకు. చెట్టుమోడుగా వుంటే మలయమారుతము రాదు. ఏదో వెఱ్ఱిగాలి వేస్తుంది ఆవిగా. మఱిన్ని మఱిన్ని ఆలాగే అంతా పెద్దసహారా యెడారిగా వుండిపోతుంది. ఆయెడారిలో ఆవొక్కమోడూ ఆవొక్కమోడుమిాద ఆవొక్క కటిమొద్దు మాలకాకి రూపుగొన్న మదనో మన్మధోమారః-ఇత్యమరః మన్మధుడూ [illegible]ండి యింకా బుగ్గిఅవుతూ వున్నట్టు ప్రచండమార్తాండుడికిక్రింద కాకాకా అంటూవుంటాడు. తాగ